PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 10-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 130 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## వీధిలో ప్రతి కుక్కను తరలించమని మేము చెప్పలేదు: సుప్రీంకోర్టు



వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల దగ్గరి నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. వీధి కుక్కల అంశం పై గురువారం కూడా విచారణ జరిగిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. పేజి 2లో

## భారత్‌పై 500 శాతం టారిఫ్‌లు..

### కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్..!



ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒకవేళ ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించేందుకు ట్రంప్‌నకు అధికారం లభిస్తుంది . ఈ బిల్లుకు సంబంధించి రిపబ్లికన్ సెనెటర్ లిండ్జీ గ్రాహమ్ ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టు చర్చనీయాంశమైంది.
ట్రంప్ తో భేటీ అయ్యి పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు గ్రాహమ్ తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. పేజి 2లో

## మమతా బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లారు..

### ఈడీ సంచలన వ్యాఖ్యలు



2లో

## మాడుగుల హల్వా..

### టేస్ట్ అదిరింది: సీఎం చంద్రబాబు



గుంటూరు కలెక్టరేట్: గుంటూరు నగర శివారులో సరస్ ప్రదర్శన - అఖిల భారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. పేజి 2లో ▶

## మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం: సీఎం రేవంత్

- 400 సీట్ల నినాదం: 2024 ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు ఆశించింది రాజ్యాంగాన్ని మార్చడానికేనని ఆయన వ్యాఖ్యానించారు.
- కాంగ్రెస్ పోరాటం: కాంగ్రెస్ పార్టీ ప్రజలను అప్రమత్తం చేయడం వల్లే బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని, తద్వారా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం ప్రస్తుతానికి వాయిదా పడిందని పేర్కొన్నారు.
- కార్పొరేట్ శక్తులు: దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.



2లో

## హైదరాబాద్‌లో భారీగా చైనా మాంజా పట్టివేత



హైదరాబాద్: నగరంలో నిషేధిత చైనా మాంజాను అధికారులు భారీగా పట్టుకున్నారు. దీని విలువ రూ. 1.2 కోట్లు ఉంటుందని అంచనా. ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి దుకాణాదారులు చైనా మాంజాను తెప్పించే క్రమంలో వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీనిపై నిషేధం ఉన్నప్పటికీ దుకాణాదారులు దీన్ని తెప్పిస్తున్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో అవి తెగి మాంజా గాలిలో వేలాడుతున్నాయి. దీంతో వాహనాలపై ప్రయాణించేవారికి చుట్టుకొని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

## బాగున్నారా.. అమ్మా..

### మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



గజ్వేల్: ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ (ఖజ=) ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. పేజి 2లో

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెరపైకి నదీ జలాల అంశం: బండి సంజయ్



2లో

## చెట్టును ఢీ కొన్న కారు...

### నలుగురు విద్యార్థుల దుర్మరణం



శంకర్‌పల్లి: రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. మీర్జాగూడ వద్ద చెట్టును కారు ఢీ కొట్టిన ఘటనలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు ఐసీఎఫ్ఏఐ వర్సిటీ విద్యార్థులు కాగా, మరొకరు ఎంజీఐటీ విద్యార్థి. మృతులను సూర్యతేజ, సుమిత్, శ్రీనిఖిల్, రోహిత్‌గా గుర్తించారు. నక్షత్ర అనే విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరంతా మోకిల నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## తిరుమలలో పెరిగిన రద్దీ



వైకుంఠ ద్వార దర్శనానికి గురువారం ఆఖరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు తరలివచ్చారు. దీంతో ఆలయ మాఢవీధులు భక్తుల గోవిందనామ స్మరణతో మారుమ్రోగిపోతున్నాయి. వివిధ ప్రాంతాల ను0చి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా శిలాతోరణం వరకు క్యూ లైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న 85,752 మంది తలనీలాలు సమర్పించుకోగా 19,443 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.69 కోట్లు

## గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

### వెంటనే గుర్తించడంతో తప్పిన ప్రమాదం





రాయదుర్గం పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో రన్నింగ్ గూడ్స్ ఇంజన్ నుంచి బోగీలు విడిపోయిన ఘటన కలకలం రేపింది. మొలకలమూరు నుంచి జిందాల్‌కు వెళ్లే గూడ్స్ రైలు.. రన్నింగ్‌లో ఉండగా, 4వ వ్యాగన్ వద్ద లింక్ కట్ కావడంతో సుమారు 45 బోగీలు.. పేజి 2లో

## పరకామణి కేసు..

### బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి: హైకోర్టు




అమరావతి: పరకామణి చోరీ కేసు నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై.. తితిదే, పోలీసు అధికారులు కేసును బలహీనపర్చారని హైకోర్టు వ్యాఖ్యానించింది. సీఐడి, ఏసీబీ నివేదికల్లో నిందితుడు రవికుమార్, కుటుంబ సభ్యులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు స్పష్టమవుతోందని న్యాయస్థానం తెలిపింది. రవికుమార్ ప్రభుత్వ ఉద్యోగి పరిధిలోకి వస్తారని స్పష్టం చేసింది.

పేజి 2లో

# సర్పంచులందరూ రెవెన్యూ డివిజన్ సాధనకై సహకరించాలి.

- చేర్యాల ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని తీర్మానాన్ని అందించిన.
- మొట్టమొదటి చుంచనకోట సర్పంచ్ గౌర్రె శ్రీనివాస్ సిపిఎం.



మేకార్తి దినపత్రిక జనవరి 9 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణం, చేర్యాల, కొమురవెల్లి , మద్దూరు, దూల్మిట్ట మండలాలతో కూడిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చేర్యాల ప్రాంత ప్రజలకు నిత్యం పాలనాపరంగా, వ్యాపార పరంగా, అభివృద్ధి పరంగా, చేర్యాల ప్రాంత ప్రజల సౌకర్యాల పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించాలని చేర్యాల ప్రాంత అభివృద్ధిని కోరుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా ఇక్కడి ప్రాంత ప్రజలు పార్టీలకతీతంగా జేఏసీగా ఏర్పడి పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం చేర్యాల ప్రాంతం పైన దృష్టిని సారించి రెవెన్యూ డివిజన్ గా ప్రకటించకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం చేర్యాల ప్రాంతంపై చిన్నచూపు చూపకుండా పెద్ద మనసుతో చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు ప్రభుత్వాన్ని చేర్యాల ప్రాంత ప్రజల పక్షన కోరడం జరిగింది. శుక్రవారం రోజున చుంచనకోట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సిపిఎం సర్పంచ్ గౌర్రె శ్రీనివాస్ తమ గ్రామపంచాయతీ బాడీ సమావేశంలో చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలనే ఎజెండాతో తీర్మానించి తీర్మాన పత్రాలను చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వకుళాభరణం నరసయ్య పంతులు సర్పంచ్ గా ఎన్నికైన గౌర్రె శ్రీనివాస్ ని అదేవిధంగా గుర్జకుంటలో ఎన్నికైన సర్పంచ్ కాశెట్టి పాండు ని సన్మానించడం జరిగింది. అనంతరం వాకులాభరణం నరసయ్య పంతులుగారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రభుత్వము వెంటనే ప్రకటించాలని రెవెన్యూ డివిజన్ అంశాన్ని నూతనంగా ఎన్నికైన మన ప్రాంత సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పార్టీలకతీతంగా మంచి మనసుతో మన చేర్యాలను అభివృద్ధి చేసుకోవాలని దృక్పథంతో వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి ప్రకటించాలని తీర్మానాలను చేయించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, తుప్పర్తి రాజు, నంగి మైసయ్య, ఉప్పల రాములు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ పిన్నింటి స్టాన్లీ కి "సేవారత్న"పురస్కారం.

మేకార్తి దినపత్రిక జనవరి 9 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



నాంపల్లి లోని ఎన్ టీ ఆర్ తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో సామాజికంగా దైవికంగా మరియు వివిధ రంగాలలో 20 సంవత్సరాలకు పైగా విశేష కృషి చేస్తున్నందులకు ప్రముఖ పాస్టర్ పిన్నింటి స్టాన్లీ ని 2026 వ సంవత్సరానికి త్రోన్ ఆఫ్ గ్రేస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బిషప్ డా×× చింత డేవిడ్ జాన్ చైర్మన్ బిషప్ డా హనోక్ ప్రభాకర్ రెడ్డి విశ్వవాణి స్టేట్ కోఆర్డినేటర్ రెవరెండ్ డా రగుయేల్ రాబర్ట్ మోస్ట్ రెవరెండ్ భాస్కర్ రెడ్డి డీన్ డా జాన్ నెల్సన్ జనరల్ సెక్రటరీ డా రాజారత్నం "సేవా రత్న " పురస్కారంతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిన్నింటి సరోజనా రెడ్డి వివిధ సేవా రంగాలలో నిష్ణాతులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధి కల్వకుంట గ్రామం లో ముగ్గులు .నిర్వహించిన ఉపాధ్యాయులు .విద్యార్థినులు

మేకార్తి దినపత్రిక జనవరి 09 మెదక జిల్లా నిజాం పెట్ మండలం రిపోర్టర్ రాము



మెదక్ జిల్లా నిజాం పెట్ మండల పరిధిలో కల్వకుంట్ల పరిషత్ ఉన్నత పాఠశాలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముగ్గల వేస్తూ, గాలి పటాలు ఎగరవేస్తూ ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియూ ఉపాధ్యాయ బృందం, విద్యారిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# క్రీడలతో స్నేహభావం.. శారీరక దారుడ్యం

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సర్దాపూర్ 17వ బెటాలియన్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలు
- విజేతలకు బహుమతులు అందించి.. అభినందన






మేకార్తి దినపత్రిక, జనవరి 09 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

క్రీడలు స్నేహభావం.. శారీరక దారుడ్యానికి దోహద పడుతాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియన్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలు మూడురోజులుగా కొనసాగుతున్నాయి. 100, 200, 400, 800, 5 కిలోమీటర్ల పరుగు పందెం, క్రికెట్, వాలీబాల్, షెటిల్, క్యారం, చెస్ పోటీలు నిర్వహించారు. శుక్రవారం ముగింపు పోటీలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ముందుగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్ పోటీలను ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ సురేష్ తో కలిసి ప్రారంభించారు. 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి తిరుపతి, రెండో బహుమతి శ్రీహరి, మూడో బహుమతి సురేష్ నిలిచారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో కంపెనీ ఏ జట్టు, ఎస్డీఆర్ఎఫ్ జట్లు రెండు రౌండ్లలో హోరాహోరీగా తలపడ్డాయి. రెండు రౌండ్లలో ఎస్డీఆర్ఎఫ్ జట్టు మంచి టీం వర్క్, సరైన పట్టుతో విజయం సాధించింది. విజేతలకు ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. వార్షిక క్రీడలు రోజువారి ఒత్తిడిని దూరం చేస్తాయని, ఉద్యోగుల అందరి మధ్య స్నేహభావం, జట్టుగా ఎలా గెలుపు సాధించాలి అనే విషయాలకు దోహదం చేస్తాయని తెలిపారు. ఆటలతో శారీరక దారుడ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఫిట్ నెస్ ఎంత కీలకమో ఆటలు ఆడడం ద్వారా తెలుస్తుందని, రోజు యోగా, వ్యాయామం, నడక ఏదైనా తప్పనిసరిగా చేయాలని సూచించారు. తానూ 2019లో ఐపీఎస్ గా ఎంపిక అయి శిక్షణ తీసుకున్నానని, ఇక్కడ ఉన్న అందరినీ చూస్తే తానూ నేర్చుకున్న అంశాలు అన్ని గుర్తుకువస్తున్నాయని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఫిట్ నెస్, క్రమశిక్షణ తదితర అంశాలు నిత్య జీవితంలో ఉత్తమ ప్రతిభ చూపేందుకు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగం, డ్రెస్ కోడ్ అనేది క్రమశిక్షణ, సేవ భావం, ప్రజల భద్రతకు తాము ఉన్నామనే భావన కలిగిస్తుందని తెలిపారు. బెటాలియన్, ఎస్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు వచ్చినప్పుడు బాధితుల రక్షణ, సురక్షత ప్రాంతాలకు తరలింపు, ఎన్నికల బందోబస్తు, జాతరల వద్ద ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారని ఇన్ ఛార్జ్ కలెక్టర్ కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, సురేష్, ఆర్ఐలు కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాం రావు, రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకులు సేవకోసం కాదు వారి సంతోషం కోసం ఉపయోగించుకున్నారు.

మేకార్తి దినపత్రిక జనవరి 09 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.

గత 5 సంవత్సరాలుగా దుబ్బాక మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.కానీ ఆ అధికారం ప్రజల సేవకు కాదు కేవలం వారి సంతోషం కోసమే ఉపయోగించారు. దుబ్బాక మున్సిపాలిటీలో డ్రైనేజ్ సమస్య ఐదు సంవత్సరాల క్రితం ఎలా ఉందో ఈరోజు కూడా అలాగే ఉంది. మంచినీటి సమస్య రోడ్ల సమస్య పారిశుద్ధ్య సమస్య నో చేంజ్ నో డెవలప్మెంట్. మున్సిపాలిటీలో సేవ కాదు అధికార దుర్వినియోగ అవినీతి అధికార దాహం కనిపించింది. కానీ ఈరోజు ఒక మంచి అవకాశం కాంగ్రెస్ పార్టీ రూపంలో మన ముందుకు వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే క్లియర్ విజయం ఉన్న ప్రభుత్వం.కాంగ్రెస్ పాలకవర్గం దుబ్బాక మున్సిపాలిటీ లో ఏర్పడితే ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకొస్తా మున్సిపాలిటీని అభివృద్ధి చేసి చూపిస్తాం ముఖ్యంగా దుబ్బాక రెవెన్యూ డివిజన్ గా మారుస్తాం. ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది. కావున తిరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బరపర్చినటువంటి అభ్యర్థులను గెలిపించాలని దుబ్బాక మున్సిపాలిటీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.అని మచ్చ శ్రీనివాస్ అన్నారు.

# డిగ్రీ కాలేజీలో ముగ్గుల పోటీలు మరియు కైట్ ఫెస్టివల్ నిర్వహణ.





మేకార్తి దినపత్రిక జనవరి 9 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గల పోటీలు మరియు కైట్ ఫెస్టివల్ ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీమతి. వి. విజయలక్ష్మ అధ్యక్షతన. డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వి.వాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని లు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను మరియు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా రంగురంగుల ముగ్గులను అలంకరించారు. అబ్బాయిలు ఒకరిని మించి ఒకరు అన్న విధంగా పతంగులను ఎగరవేశారు. పతంగుల ఎగరవేసే కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులంతా ఉత్సాహంగా గడిపారు. ఇట్టి కార్యక్రమంలో కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. ప్రభాకర్, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్పిఓ పాక ధర్మపురి, టి ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్.శ్రవణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. అది విష్ణు, డాక్టర్. కేవీ. బిక్షమయ్య,మనోహర్, శ్రీనివాస్,కృష్ణ ప్రసాద్, మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జగన్నాథం దీపిక, భార్గవి, రమ్య రవీందర్, శంకర్ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కెసిఆర్ నగర్లో క్రికెట్ టోర్నమెంట్

మేకార్తి దినపత్రిక డిసెంబర్09 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్



సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలం సిద్దిపేటలో ఈ రోజు డబల్ బెడ్ రూమ్ కేసీఆర్ నగర్లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఈరోజు ఆడిన టీం లో చాలా ఉత్సాహంగా ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్నారు రేపు ఎల్లుండి రెండు రోజులు ఇంకా మ్యాచ్ లు ఉన్నాయి 11-01-2026 అధికారం రోజు ఫైనల్ ఉంటుంది.. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్ దొంతుల సురేష్ గారు మాట్లాడుతూ యువకుల్లో క్రీడా స్పూర్తి నింపడానికి ఈ యొక్క టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నాను డబల్ బెడ్ రూమ్ లో ఉన్న యువ కిశోరాలు పెద్దలు ఇక్కడి ప్రజలందరూ యొక్క క్రీడా స్పూర్తిని దర్శించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు ఈరోజు ఆడిన మ్యాచ్లో గెలుపు ఓటమి సహజమని గెలుపొయిన ఓటమినా సహజంగా తీసుకోవాలని ఇలాంటి అవకాశం భవిష్యత్తులో చాలా ఉంటాయని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మొదటి మ్యాచ్ టాస్ టూ టౌన్ పిఎస్ సంజీవరెడ్డి సార్ వారి చేతుల మీదుగా టాస్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కేసీఆర్ నగర్ ప్రజలు పాల్గొన్నారు

# అంగన్వాడీ వేచరేణి 3 సెంటర్ లో ఘనంగా తల్లుల కమిటీ మరియు అన్నప్రాసన కార్యక్రమం.

మేకార్తి దినపత్రిక జనవరి 9. సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేయడానికి మరియు పౌష్టికాహార పంపిణీలో పారదర్శకత పెంచడానికి ప్రభుత్వం తల్లుల కమిటీలను (వీశేష్త్రవతీం జశీఎఎఞవవం) కొత్తగా ఎన్నుకోవాలని నిర్ణయించింది. ఈ కమిటీలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యం, ఆహారం మరియు ముందస్తు విద్య పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. కమిటీ ఎన్నిక మరియు సభ్యుల వివరాలు:సభ్యుల సంఖ్య:11 మంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలో నమోదైన చిన్నారుల తల్లులు, గర్భిణులు, బాలింతలు మరియు స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉంటారు.నిర్వహణ: అంగన్వాడీ కార్యకర్త ఈ కమిటీకి కన్వీనర్ గా ఉన్నారు. గ్రామ సర్పంచ్ వెంకట్లక్ష్మిదుర్గారెడ్డి గారు, అంగన్వాడీ టీచర్ రాధ,ూచీవీ, ఆశకార్యకర్తలు,ఆయమ్మ,మరియు పిల్లల తల్లిదండ్రులు ,గర్భిణీలు ,బాలింతలు పాల్గొన్నారు మరియు అన్నప్రాసన 6 నెలలు నిండిన పాపకు చేశారు పౌష్టికాహార పర్యవేక్షణ: అంగన్వాడీల్లో అందించే బాలామృతం, గుడ్లు, పాలు మరియు వేడి భోజనం నాణ్యతను తనిఖీ చేయడం.ఆరోగ్య సేవలు: గర్భిణులు మరియు బాలింతలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, టీకాలు అందేలా చూడటం.ప్రయోజనం:ఈ కమిటీల ద్వారా అంగన్వాడీ సేవలపై స్థానిక ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా, క్షేత్రస్థాయిలో లోపాలను సరిదిద్దడానికి అవకాశం ఉంటుంది. కొత్తగా ఎన్నికైన సభ్యులు నెలకు ఒకసారి సమావేశమై కేంద్రం పనితీరును సమీక్షించాలని అధికారులు సూచించారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాల దమ్మనపేట లో సంక్రాంతి సంబరాలు

మేకార్తి దినపత్రిక జనవరి 9 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ముగ్గుల పోటీలు కైట్ ఫెస్టివల్ ను ప్రిన్సిపల్ ఏ. శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని లు ఉత్సాహంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ను మరియు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా రంగురంగుల ముగ్గులను అలంకరించారు అబ్బాయిలు పతంగులను ఎగురవేశారు పతంగుల ఎగురవేసే కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. సుమలత. బాబు జాన్. వి శ్రీనివాస్. అంజుమ్. పి చంద్రశేఖర్ ఏ రేణుక. ఎండి అబ్దుల్ రవూఫ్ బి. సుహాసిని పాల్గొన్నారు

## భీమ్ ఆర్మీ నిర్మల్ పట్టణ అధ్యక్షులుగా బూడుదల రాజేశ్వర్

మేకార్తి దినపత్రిక జనవరి 9



భీమ్ ఆర్మీ నిర్మల్ పట్టణ అధ్యక్షులుగా బూడుదల రాజేశ్వర్ నీ రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవారం విశ్రాంతి భవనం ఉద్యమ లక్ష్యలను మరింత పటిష్టం చేయడానికి మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భీమ్ ఆర్మీ అండగా ఉంటుంది మరియు మీరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాన్షీరామ్ ఆశయాలకు కట్టుబడి మహనీయుల అడుగుజాడల్లో నిజాయితీగా చిత్తశుద్ధిషో పనిచేస్తారని నిర్మల్ పట్టణంలోని అన్ని వార్డుల కమిటీ వేసి భీమ్ ఆర్మీ ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఉద్యమానికి కట్టుబడి ఉండగలరు ఈ యొక్క నియామక పత్రాన్ని భీమ్ ఆర్మీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు దాసరి శివ అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నిగులాపు లింగన్న నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు కృష్ణ స్వామి పాల్గొన్నారు

## సిద్దిపేట నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రష్మీ పెరుమాళ్ , ఐపిఎస్

మేకార్తి దినపత్రిక జనవరి 9
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట్ నూతన పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్., ఐపిఎస్., ముందుగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి తదనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ సిహెచ్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఎసిపి నరసింహులు, హుస్నాబాద్ ఏసీపి సదానందం, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, పోలీస్ అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది ,అధికారులు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి మొక్కలను అందజేశారు. కమిషనర్ కార్యాలయంలో ఉన్న అన్ని విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించి , ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అందరూ కలిసి టీం వర్క్ చేయాలి. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నరసింహులు, సుమన్ కుమార్ మరియు ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం



మేకార్తి దినపత్రిక, జనవరి 09 తంగళ్ళపల్లి రిపోర్టర్ నరసింహులు

జిల్లా : రాజన్న సిరిసిల్ల తంగళ్ళపల్లి కేంద్రంలో గ్రామం దేశాయి పల్లి తెలంగాణ.పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంకణాల రజిత రమేష్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు, పాల డైరీ చైర్మన్ లక్ష్మరెడ్డి ,మండల పశు వైద్యాధికారులు డాక్టర్ మౌనిక గారు, గోపాల మిత్ర సూపర్వైజర్ రాములు, గోపాలమిత్రులు సాగర్ సంతోష్ సతీష్ పశువైద్య సిబ్బంది , పాడి రైతులు సుమారు 50 నుంచి 60 మంది పాల్గొన్నారు, ఇందులో సుమారు 40 గేదెలు, 20 ఆవులకు చూడి పరీక్షలు చేసి వాటికి అవసరమైన చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది

## ఎం.పీ.పి. యస్ నార్లపూర్ పాఠశాల ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించిన.విద్యార్థులు . ఉపాధ్యాయులు.



మేకర్తి దినపత్రిక జనవరి 09 మెదక జిల్లా నిజాం పెట్ మండలం రిపోర్టర్ రాము

మెదక్ జిల్లా నిజాం పెట్ మండల పరిధిలో నార్లపూర్ ఎపిఎ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముగ్గుల వేస్తూ, గాలి పటాలు ఎగరవేస్తూ ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల మరియూ ఉపాధ్యాయ బృందం, విద్యారిని విద్యార్థులు . చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన ప్రముఖ న్యాయవాది అజారుద్దీన్

మేకార్తి దినపత్రిక జనవరి 9



మైనార్టీల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది మహమ్మద్ అజరుద్దీన్ గురువారం హస్తం పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిన్ను,ఖాదర్ పాషా, సయ్యద్ బదర్, మహమ్మద్ ఖుద్దుస్,నుస్రత్, షాహీద్, సయ్యద్ జహీర్, ఖైసర్, రియాజ్, మజారుద్దీన్, రహీమ్ ఉద్దీన్, యూనస్, అర్షద్, జహీద్, ముజాహిద్, అహ్మద్, జహీర్, అహ్మద్, ఇసాక్, నజాం, వాజీద్, ఇసాక్, ఇల్యాస్, అఫ్రోజ్, ఫెరోజ్, అయాన్ ఖాన్, యూసుఫ్, రయిస్, ఆన్వర్, కలీమ్, మోయిన్, పాషా, అక్తర్, అలీమ్, సల్మాన్, అద్నాన్, సలీమ్, అహ్మద్, సోహెల్, జాకీర్, షాకీర్, లతీఫ్, నసీర్, అబ్దుల్ రెహమాన్, సమీర్, సయ్యద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సత్కారం.




మేకార్తి దినపత్రిక జనవరి 9
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

వీరన్నపేటగ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా "బంగారిగాల్ల కిరణ్ కుమారుఎన్నికైన అనంతరం, గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఆత్మీయంగా కలుసుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అంకితభావానికి గుర్తింపుగా "ప్రత్యేకంగా సిద్ధం చేసిన పెన్నులను ప్రతి ఉపాధ్యాయునికి అందజేస్తు ఉపాధ్యాయుల సేవలకు ఇది మా చిన్న గౌరవాభివందనం అని తెలిపారు". విద్యే గ్రామ అభివృద్ధికి పునాది అన్న నమ్మకంతో, పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు కోసం ఉపాధ్యాయులతో సమన్వయంగా పనిచేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యెలికట్టే శైలజ – శివశంకరు , వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ముందు గుంతలు పూడ్చివేత

### అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి భాను ప్రత్యేక చొరవతో

మేకార్తి దినపత్రిక జనవరి 9
గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం గుంతలు పడి రెండు సంవత్సరాలు గడిచింది ఇక్కడ అంబెడ్కర్ జయంతి వర్ధంతి తో పాటు అధికారిక కార్యక్రమాలు చేసుకోవడానికి అసౌకర్యంగా ఉండడంతో ఇట్టి విషయాన్ని అంబెడ్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి భాను దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి కొంతమంది స్థానిక కాంట్రాక్టర్లతో మాట్లాడి వారి సహాయంతో ఈరోజు అంబెడ్కర్ దగ్గర చుట్టూ ఉన్న గుంతలను కంక్రిట్ సిమెంట్ తో సీసీ పోయడం జరిగింది గుంతలు పూడ్చడానికి సహకరించిన కంటాక్టర్ల తోపాటు మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సగౌడ్ స్థానిక వార్డ్ మెంబర్ అక్కపెల్లి లత బాలయ్య లకు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్ దళిత సామాజిక నాయకులు శనిగరపు నరేష్ వర్మ నాయకులు మల్యాల రాజ్ వీర్, ఎర్రోళ్ల శ్రీహరి,ఇరిగి సందీప్, బంధమీద దేవయ్య, గొల్లపల్లి స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## జహీరాబాద్లో 'క్రికెట్.గోల్డ్ కప్ష పోరు.. అదిరిన ఆరంభం !

మేకార్తి దినపత్రిక జనవరి 9

జహీరాబాద్లోని బాగారెడ్డి క్రీడా మైదానంలో 'ఖిజర్ యఫై-4 గోల్డ్ కప్ష క్రికెట్ టోర్నీ ఘనంగా ప్రారంభమైంది.



పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. తొలి పోరులో అనాస్ ఆర్ సీసీ(హైదరాబాద్)పై జై సేవాలాల్ సీసీ (జహీరాబాద్) 34 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, క్వార్టర్ ఫైనల్కు దూసుకెళ్లింది. ఆల్రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న భరత్ శర్మకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ష అవార్డు లభించింది.

## నూతన పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం.




మేకార్తి దినపత్రిక జనవరి 9
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కొండపాక మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం తో పాటు వార్డ్ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తో పాటు, పాఠశాల అభివృద్ధి కొరకు సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసన్నమని, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నవిత, వార్డు సభ్యులు జ్యోతి సంజీవ్, గద్దె రాజు, తుమ్మ స్వాతి, కుమ్మరి ఎల్లం, తుమ్మ నాగయ్య, వడ్ల సుజాత, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్:

మేకార్తి దినపత్రిక జనవరి 9
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

గజ్వేల్ నియోజికవర్గం కెసిఆర్ దత్తత గ్రామం నర్సన్నపేట లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం చే మొక్కలు నాటిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన రాష్ట్ర కోర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ రావు. సర్పంచ్ –గిల్క బాల్ నర్సయ్య ఉపసర్పంచ్ –ఊడెం రాం రెడ్డి వార్డు సభ్యులు



ఈ సందర్భంగా సర్పంచ్ ఉపసర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకుడు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు కృతజ్ఞతలు తెలుపుతూ ఇంత గొప్ప కార్యక్రమం లో నూతన పాలకవర్గం చే మొక్కలు నాటడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి గ్రీన్ నర్సన్నపేట గా తీర్చిదిద్దాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గిల్క లలిత. కానుగంటి మహిపాల్ రెడ్డి మందాల స్వప్న మహేందర్ రెడ్డి. జుర్రు బాబు. 7వార్డ్ – ఊడెం నాగరాణి రవీందర్ రెడ్డి రాజమైన కళ్యాణి కృష్ణ. గిల్క నరేష్. తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామం పై దాతృత్వాన్ని చూపిన ఉప్పల శ్రీనివాస్



మేకార్తి దినపత్రిక జనవరి 09 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

సిద్దిపేట జిల్లా నారాయణ రావు పేట మండలం లక్ష్మ దేవి పల్లి గ్రామానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారి సమక్షంలో శవ పెటిక ను అందించిన ఉప్పల శ్రీనివాస్, తన గ్రామానికి గొప్ప దాత్రుత్వాన్ని చాటుకున్న ఉప్పల శ్రీనివాస్ ను అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ సర్పంచ్ పోతుల రమేష్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఆంజనేయులు మల్లేష్ ప్రభాకర్ ఎల్లేష్ శ్రీను రాజు భాస్కర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు

# పెద్దరెడ్డిపేటలో పారిశుద్ధం అస్తవ్యస్తం

- రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు. వాహనదారులు
- పట్టించుకోని గ్రామ సర్పంచ్



మేకార్తి దినపత్రిక జనవరి 9
పుల్కల్ మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది దీంతో గ్రామ ప్రజలు వాహనదారుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అటువైపు వెళ్లాలంటేనే వాహనదారు లు జంకుతున్నారు దీంతో అట్టి మురుగునీరుపై దోమలు స్వైర విహారం చేస్తున్నాయి దీంతో గ్రామ ప్రజలు దోమ కాటు వల్ల పలువురు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు తాము సర్పంచ్గా గెలిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్న హామీలు ఏమయ్యాయి అని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు అంతేకాకుండా నూతన సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టి 20 రోజులు కావస్తున్న గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్యం పట్ల పాలకులు ఏమాత్రం స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆరోపిస్తున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే అట్టి మురుగు నీటి వల్ల వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామన్నారు ఇట్టి మురుగు నీటి వల్ల. డెంగ్యూ మలేరియా .వంటి రోగాల బారిన పడతామని గ్రామస్తులు అంటున్నారు .ఇట్టి సమస్యను పలు మార్లు గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు ఏమాత్రం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు కావున వెంటనే సంబంధిత అధికారులు. కానీ .గ్రామ సర్పంచ్ గాని .అట్టి సమస్యను వెంటనే పరిష్కరించి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అల్పాహారం నిధులు విడుదల



మేకార్తి దినపత్రిక జనవరి 9
పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల వేళ అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని సంగారెడ్డి డీఈఓ తెలిపారు. ఫిబ్రవరి 16 నుంచి మార్చి 10 వరకు అల్పాహారం అందించాలని, ఇందుకోసం జిల్లాకు రూ. 26,14,590 మంజూరైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షంచారు

## సుల్తాన్పూర్ జేఎన్టీయూలో టెక్నాలజీపై సెమినార్.



మేకార్తి దినపత్రిక జనవరి 9
సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఇండియా ఏ 2047' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. నూతన సాంకేతికతలు భారతదేశ భవిష్యత్తును ఎలా మారుస్తాయి, విద్యార్థులకు ఎలాంటి అవకాశాలు కల్పిస్తాయనే దానిపై నామిక్ ఇన్స్టిట్యూట్ నిపుణులు అవగాహన కల్పించారు. ఐఐటీ గాంధీనగర్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని సాంకేతిక అంశాలపై చర్చించారు.

## రహదారి భద్రత మహోత్సవ కార్యక్రమం



మేకార్తి దినపత్రిక జనవరి 9
సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఆదేశాల మేరకు బుధవారం నాడు ఉదయం సంగారెడ్డి పట్టణంలో గల పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రహదారి భద్రతా మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వాహన దారులతో ప్రతిజ్ఞ చేయించి అవగాహన నిర్వహించారు.సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ...ఈ మధ్యకాలంలో అతివేగం మరియు మద్యం తాగి వాహనాలు నడపడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుచున్నాయి అని...ఈ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు ఉంచుకొని...కారులో ప్రయాణించే వాహనదారులు సీట్ బెల్ట్ ధరించి సాఫీగా ప్రయాణం చెయ్యాలి అని... అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలను నడపాలి అని వాహనదారులకు సూచించారు.ఈ రహదారి భద్రత మహోత్సవ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్.ఐ లు రాములు,సాయిలు అదనపు ఎస్.ఐ లు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు...

## జహీరాబాద్లో 'క్రికెట్.గోల్డ్ కప్ప పోరు.. అదిరిన ఆరంభం !



మేకార్తి దినపత్రిక జనవరి 9
జహీరాబాద్లోని బాగారెడ్డి క్రీడా మైదానంలో 'ఖిజర్ యఫై-4 గోల్డ్ కప్ప క్రికెట్ టోర్నీ ఘనంగా ప్రారంభమైంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. తొలి పోరులో అనాస్ ఆర్ సీసీ(హైదరాబాద్)పై జై సేవాలాల్ సీసీ (జహీరాబాద్) 34 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, క్వార్టర్ ఫైనల్కు దూసుకెళ్లింది. ఆల్రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న భరత్ శర్మకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ణ అవార్డు లభించింది.

## రెండేళ్ల బాలుడిపై వీధి కుక్క దాడి



మేకార్తి దినపత్రిక జనవరి 9
పుల్కల్ మండలం మిన్పూర్ గిరిజన తండాలో ఓ వీధి కుక్క రెండేళ్ల బాలుడిపై దాడి చేసింది. తండాకు చెందిన గోరం కేధర్ నాథ్ ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్క కరిచింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. తండాలో కుక్కల బెడదపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పటాన్ చెరులో భారీ అగ్ని ప్రమాదం



మేకార్తి దినపత్రిక జనవరి 9
పటాన్చెరు మండలం ఇస్నాపూర్లోని ఓ ఫర్నిచర్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఫర్నిచర్ అంతా తగలబడి, దట్టమైన నల్లటి పొగలు ఆ ప్రాంతాన్ని కమ్మేశాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలు, ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

## జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని మహేంద్ర కాలనీ నుంచి కౌన్సిలర్ పదవికి పోటీ చేస్తున్న వై. జాన రెడ్డి



మేకార్తి దినపత్రిక జనవరి 9
ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వృత్తిరీత్యా జర్నలిస్టుగా ప్రజల సమస్యలపై ఎన్నో ఏళ్లుగా నిరంతరం పోరాటం చేస్తూ, ప్రజా స్వరం గా నిలిచిన వై. జాన రెడ్డి ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి మహేంద్ర కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రజల కష్టసుఖాలను దగ్గర నుంచి చూసిన అనుభవంతో కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలన్న సంకల్పంతో ఆయన ఈ ఎన్నికల బరిలోకి దిగారు. మహేంద్ర కాలనీలో త్రాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్ల దుస్థితి, వీధి దీపాల కొరత, పారిశుద్ధ్య లోపాలు వంటి అనేక సమస్యలు ఏళ్ల తరబడి పెండింగ్లో వీటిని ఉన్నాయని, పరిష్కరించడమే తన ప్రధాన అజెండా అని వై. జాన రెడ్డి స్పష్టం చేస్తున్నారు. జర్నలిస్టుగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించిన తాను, ఇప్పుడు కౌన్సిలర్గా ప్రజల తరఫున నేరుగా పాలనలో భాగస్వామిగా మారి పనులు చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు.ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటి తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడుతున్న వై. జాన రెడ్డి, తనపై నమ్మకం ఉంచితే కాలనీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తానని హామీ ఇస్తున్నారు. యువత, మహిళలు, వృద్ధులు,

## లంచం తీసుకున్నాడు.. అడ్డంగా దొరికాడు!



మేకార్తి దినపత్రిక జనవరి 9
జిన్నారం ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ లంచం తీసుకుంటున్న వీడియో వైరల్ గా మారింది. సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ అల్లీనగర్ శివారులోని27 సర్వే నం. ప్రభుత్వ స్థలంలో కొందరు ఇళ్ల నిర్మాణాల కోసం 2 నెలల క్రితం =×తో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో సికింద్రాబాద్లోని ప్యారడైజ్ వద్ద నగదు ఇచ్చారు. 6న నిర్మాణాలను తహశీల్దార్ ఆదేశాలతో కూల్చివేశారు. ఆగ్రహించిన సదరు వ్యక్తులు డబ్బులు తీసుకుంటున్న వీడియోను ూవీలో వైరల్ చేయడంతో ఘటనపై తహశీల్దార్ దేవదాసు విచారణ చేపట్టారు.

## మహానుభావుడు 55 సార్లు రక్తదానం



మేకార్తి దినపత్రిక జనవరి 9
సదాశివపేట పట్టణానికి చెందిన వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు బత్తుల అనిల్ కుమార్ 55 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. తన రక్తాన్ని దానం చేసి ఎన్నో ప్రాణాలు కాపాడినట్లు చెప్పారు. అత్యవసర సమయంలో బాధితులను ఆదుకోవడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. పలువురు ఆయనను అభినందించారు.

## గురు కృప దినోత్సవం కార్యక్రమం ఆహ్వానం పత్రిక అందుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి .పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు .

మేకార్తి దినపత్రిక జనవరి 9



నియోజకవర్గం సిర్గాపూర్ మండలం గైరాంత్ తాండ వంగదళ్ గ్రామం చెందిన భక్తులు గురుకృప దినోత్సవం సేవాలాల్ దీక్ష భూమి కొత్తపల్లి లో గురువు దినోత్సవ కార్యక్రమం పార్వతీ తరువాత కొత్తపల్లి గ్రామంలోనే సేవాలాల్ దీక్షలు జనవరి 11న గురువు కృప దినోత్సవం గురుమిలాన్ దివస్ దీక్ష భూమి కొత్తపల్లి హెచ్ లో జరుపుకుంటారు. వేలాది భక్తుల మధ్య భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా మూడు రోజులు బిక్షయందు జాతర నిర్వహిస్తారు. భిక్షభూమి వరకు భజనలు చేస్తూ భాజా భజంత్రీలతో పల్లకి మోస్తూ పాదయాత్రగా దీక్ష భూమి కొత్తపల్లి కి చేరుకుంటారు. అందజేసిన గ్రామ తండవాసుల ఆహ్వానం నమస్తే అందుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు. పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు వాల్ పోస్టర్ జూఽతీ గారు అందుకున్నారు . వారితోపాటు దామ నాగన్న మాజీ ఎంపీపీ.జైపాల్ మాజీ ఎంపీటీసీ. దింగబర్. ధన్సింగ్. అశోక్ .మోహన్ రెడ్డి .సంగారెడ్డి . బీ రాజు.విఠల్ రెడ్డి. బాబురావు తదితరులు పాల్గొన్నారు .

## మంచి సందేశం దేశంలోనే తొలిసారిగా కందిలో!



మేకార్తి దినపత్రిక జనవరి 9
కంది వద్ద గల ఐఐటీ హైదరాబాదులో దేశంలోనే తొలిసారిగా ఊపిరితిత్తుల సమస్యలను అరికట్టడానికి పరిశోధనల కేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ పరిణామమని ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ పద్మవిభూషణ్, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఐఐటీ హైదరాబాద్ యూనివర్సిటీలో ఐఎల్వాచ్ భాగస్వామ్యంతో పరిశోధన కేంద్రం ఏర్పాటుతో ఇక్కడ మరిన్ని పరిశోధన కేంద్రాలకు పునాది ఏర్పడుతుందన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ఒక రాజా దర్బార్



మేకార్తి దినపత్రిక జనవరి 9
మండల లోని తహసిల్దార్ కార్యాలయం నిత్యం వివిధ గ్రామాల నుండి భూమి రిజిస్ట్రేషన్ నిమిత్తం భూముల యొక్క సమస్యల గురించి ప్రతిరోజు అధిక మొత్తంలో ప్రజలు రావడం జరుగుతుంది. కార్యాలయం లోనికి రావడానికి ముందు చెప్పులు విడిచేసి రావాలే అని ఎమ్మార్వో గారు ఆదేశించడం నేను చెప్పింది వినాలని చెప్పడం అలాగే సామాన్యులకే ఈ నిబంధన ఉన్నత అధికారులకు ఈ నిబంధన వర్తించదు ఉన్నత స్థాయి అధికారులు చెప్పులతోని కార్యాలయంలోనికి రావచ్చు ఈ విధంగా మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం రాజ దర్బార్ లాగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గతంలో హరితహారం లో నటించిన చెట్లను నరికి వేయడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు కూర్చోవడానికి నీడ లేకుండా పోయింది. భూమి సమస్యలు కూడా నెలల కొద్ది పెండింగ్లోనే ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు అవుతున్నాను అలాగే ఉన్నత అధికారులు స్పందించి ప్రజలకు న్యాయం చేసి కార్యాలయాల చుట్టూ ప్రజలును నెలల తరబడి తిప్పుకోకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## లింగంపల్లి గ్రామ ఆడబిడ్డ రాములమ్మ -రాములు గారి కుమార్తె గాయత్రి యొక్క (మెచుర్) వేడుకకు హాజరై చీర లిప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ శ్రీ కోనదొడ్డి ఆనందం



మేకార్తి దినపత్రిక జనవరి 9
కొనదొడ్డి సర్పంచ్ ఆనందం మరియు వారి సతీమణి మరియు వార్డు మెంబెర్స్. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ ూాజూ డైరెక్టర్ శివాజీ రావు, రేగోడ్ మండల మైనారిటీ అధ్యక్షుడు ఓసిం, యూత్ అధ్యక్షుడు చంద్రయ్యా, 8వ వార్డు మెంబర్ ఖాజా, రేగోడ్ మండల చీూఖ× జనరల్ సెక్రటరీ అమీర్, గ్రామ పెద్దలు గంగారం, తాజోదీన్,అయుబ్, సుభాష్ రావు, మల్లేశం, నాగేశం, రవి, మల్లేశం, విఠల్ మరియు గ్రామస్తులు.తదితరులు పాల్గొనారు

# మినిస్టర్ సాబ్ దర్గాకు తశ్రీఫ్ లాయిఏ...

**- మైనార్టీ సంక్షమ శాఖ మంత్రిని సన్మానించిన జేపీ దర్గా వాసులు**
**- హజరత్ జహంగీర్ పీర్ దర్గా ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానం**

మేకార్తి దినపత్రిక జనవరి 9



తెలంగాణలో కుల మతాలకు అతీతంగా విరాజిల్లుతున్న పరమ పవిత్ర పుణ్యక్షత్రం హజరత్ జహంగీర్ పీర్ దర్గా వార్షిక ఉత్సవాలకు హాజరుకావాలని స్థానికులు మైనార్టీ సంక్షమ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. జనవరి నెల 15వ తేదీనాడు హజరత్ జహంగీర్ పేరు దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా గంధోత్సవం కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరుకావాలని మంత్రి అజారుద్దీన్ ను దర్గాకు చెందిన సయ్యద్ హబీబ్, మొహమ్మద్ హమిత్, సయ్యద్ జహంగీర్ లు కోరారు. ప్రతియటా పెద్ద ఎత్తున నిర్వహించే హజరత్ జహంగీర్ పీర్ దర్గా వార్షిక ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమానికి మైనార్టీ సంక్షమ శాఖ మంత్రిగా హాజరుకావాలని కోరారు. బాబా ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా వారిని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో విశిష్టాత్మకంగా రూపొందించే ఈ వేడుకలకు తప్పకుండా హాజరుకావాలని మంత్రిని కోరినట్లు సయ్యద్ హబీబ్ మీడియా తెలిపారు.

# కాంగ్రెస్ లో బహిర్గతమవుతున్న లుకలుకలు

**- పార్టీ నుండి బయటకు వెళ్లకుండా క్యాడర్‌ని కాపాడుకోవాలని తాపత్రయంలో కాంగ్రెస్ నాయకులు**
**- వర్గపోరులోసతమతమవుతున్న ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ**






మేకార్తి దినపత్రిక జనవరి 9

డిసెంబర్ నెలలో జరిగిన సర్పంచ్ ఎలక్షన్లకు కాంగ్రెస్ మద్దతుదారులు అయినా సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ గెలడంతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న తరుణంలోఅందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రూప్ విభేదాలు నీవురుగప్పిన నిప్పులా ఎప్పుడు ఎప్పుడు అంటూ ఎదురు చూస్తున్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 2012లో ఆందోల్ జోగిపేట రెండుగ్రామలు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరిగింది అప్పటినుండి ఆందోల్ లో ఉన్న ఏకైక మున్సిపాలిటీ. మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ జిల్లాలోని అతిపెద్ద ఎడ్యుకేషన్ హబుగా ఏర్పాటు చేయడం జరిగింది ఇప్పుడు వైద్య వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న దామోదర్ రాజనర్సింహ గారు నర్సింగ్ కాలేజ్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తూ హెల్త్ హబ్ గా నియోజవర్గంలోని ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధి వైపుకు దూసుకు పోవడానికి ఎంతో కృషి చేస్తున్నారు కానీ ఆందోల్ జోగిపేట లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు 30 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కాంగ్రెస్ నాయకులు హెల్త్ మినిస్టర్ అయిన తర్వాత వేరే పార్టీ నుండి వచ్చిన నాయకులు మొత్తం క్లీన్ షిప్ చేసి కేవలం "కాంగ్రెస్ అంటేనే అందోలు "ఆందోల్ అంటేనే కాంగ్రెస్ "అని మున్సిపాలిటీలో ఉన్న దాదాపు 75% సీనియర్ నాయకులు అందరూ కాంగ్రెస్ పార్టీలోని దామోదర్ రాజనరసింహ నాయకత్వంలో పని చేయడం జరుగుతుంది గెలిచిన సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే మున్సిపల్ ఎన్నికలకు ఆందోళనలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గ్రూప్ తగాదాలు బహిర్గతం కాబోతున్నాయి ఈ మధ్యనే ఇక్కడ దగ్గరలో ఉన్న ఒక దేవస్థానం వద్ద ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తన గ్రూప్ నాయకులు పార్టీ మరవద్దని పార్టీలోనే ఉండాలని మీ సేవలను కచ్చితంగా పార్టీ గుర్తిస్తుందని నాయకుల వద్ద నుండి మాట తీసుకున్నట్టు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలో ప్రజలు గుసగుసలాడుతున్నారు ఈమధ్య పార్టీలోకి వచ్చిన కొందరు నాయకులు ఇప్పించాలని వారి నాయకుల ద్వారా బేరసారాలు ప్రారంభించారని ఈ పరిణామం ఎటువైపు దారి తీస్తుందో అర్థం కాక కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు ఒకవైపు సీనియర్ నాయకులు ఇంకో వైపు కొత్తగా వచ్చిన నాయకులు వీరిద్దరితో జోగిపేటలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తలనొప్పిగా మారింది అంటూ ప్రజలు చెవులు కోరుకుంటున్నారు ఇంత జరుగుతున్న ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ ముఖ్య నాయకులు స్పందించకపోవడం గమనార్హం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట యందు వృక్షశాస్త్ర విభాగంలో విస్తృతోపన్యాసం

మేకార్తి దినపత్రిక జనవరి 9



నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోగిపేట యందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. రమేష్ సార్ గారి ఆదేశానుసారం కళాశాలలోని వృక్షశాస్త్ర విభాగానికి సంబంధించి డిగ్రీ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ సైన్స్ విద్యార్థిని విద్యార్థులకు వృక్ష శరీర ధర్మ శాస్త్రం నుండి కిరణ జన్య సంయోగ క్రియ అనే అంశం పైన విస్తృత ఉపన్యాసాన్ని లిడాక్టర్. ఎన్.సిద్ధులు గారు చెప్పడం జరిగింది. ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు రీసెర్చ్ వంటి పలు అంశాలను గురించి తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని చెప్పారు. వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకురాలు డాక్టర్. ఏ. శైలజ మాట్లాడుతూ ఇ లాంటి కార్యక్రమాల వలన విద్యార్థిని విద్యార్థులలో పఠనాసక్తి కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్. సిహెచ్. శ్రీకాంత్ గారు, జంతు శాస్త్ర విభాగం అధ్యాపకురాలు వి. మాధవి గారు, కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకురాలు కల్పన గారు, ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పెరుగుతున్న చలి తీవ్రత ప్రజలు

మేకార్తి దినపత్రిక జనవరి 9



తెలంగాణలోని జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలో చలి తీవ్రత తీవ్రస్థాయికి పెరిగిపోయింది సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం తోమిది వరకు చలి ఎక్కువగా ఉంటుంది కాబట్టి వృద్ధులు జాగ్రత్తలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నమస్తే ఇందూర్ జహీరాబాద్ రిపోర్టర్ అఖిల్ పేర్కొనడం జరిగింది.తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది, ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుండి వీస్తున్న శీతల గాలుల వల్ల చలి పులి పంజా విసురుతోంది, దీంతో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది, కొన్ని ప్రాంతాల్లో గత పదేళ్ల రికార్డులు బద్దలు కొడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చలి తీవ్రత రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని సూచనలు ఉన్నాయి, ముఖ్యంగా జహీరాబాద్ కోహీర్ ఝరాసంగం వంటి ప్రాంతాల్లో 4.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

## ఇందిరమ్మ చీరలు పంపిణి

మేకార్తి దినపత్రిక జనవరి 9



మండలంలోని మేధాపల్లి గ్రామంలో ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ యువ నాయకుడు అభిలాష్ రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం పేద మహిళలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న చీరల కార్యక్రమం, ఇది గత బతుకమ్మ పండుగ సమయంలో ప్రారంభమైంది, అర్హులైన ప్రతి మహిళకు నాణ్యమైన చీరలను అందజేయడమే లక్ష్యం, అయితే ఈ పంపిణీ ఇంకా కొనసాగుతోంది.తెలంగాణ లో అర్హులైన ప్రతి పేద మహిళకు 'ఇందిరమ్మ చీరలు' అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా చీరలు అందని దాదాపు 15 లక్షల మంది మహిళలకు సంక్రాంతి పండుగలోపు పంపిణీ చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అయితే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా కొన్ని చోట్ల వాయిదా పడగా.. మళ్లీ చీరల పంపిణీని ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డు లేని వారు ఆధార్ లేదా ఓటర్ కార్డు చూపించి ఈ చీరలను పొందవచ్చు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణ ఉపసర్పంచ్ మాజార్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జోగిపేటలో శివ స్వామి దీక్షలు ప్రారంభం

**శివ స్వాములకు అన్నప్రసాదం కొరకు సరుకులు అందజేసిన పట్లూరు శివశేఖర్ కుటుంబ సభ్యులు**

మేకార్తి దినపత్రిక జనవరి 9



శివ దీక్షలు ప్రారంభం అయిన సందర్భంగా జోగిపేట పట్టణలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం లో సన్నిధానం నిర్వహించుకుంటున్న శివమాల వేసుకున్న శివ స్వాములకు అన్న ప్రసాదము కొరకు సరకులను అందజేసిన పట్లురి శివ శేఖర్ కుటుంబం ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పి. నారాయణ,డి బి నాగభూషణం రామ గౌడ్, మల్లి ఖార్జున్, చాపల వెంకటేశం బిర్ల శంకర్, డాకురి అశోక్, వుసా నాగ రాజు, ఆకుల శంకర్ మరియు శివ స్వాములు పాల్గొన్నారు

## భక్తి ఉ సేవ ఉ సత్సంకల్పానికి ప్రతీకగా ఒక అందమైన కార్యక్రమాన్ని నిర్వహించిన మాద్రి పృథ్వీరాజ్.

మేకార్తి దినపత్రిక జనవరి 9



పటాన్చెరువు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ హనుమాన్ ఆలయంలో ప్రతి శనివారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న మహిళలను ప్రోత్సహిస్తూ, లలితా సహస్రనామం, హనుమాన్ చాలీసా వంటి పవిత్ర గ్రంథలను అందజేసిన మాద్రి పృథ్వీరాజ్ గారు. ఈ సందర్భంగా మహిళల ఆధ్యాత్మిక నిబద్ధతను అభినందిస్తూ, మన సంస్కృతిఉసంప్రదాయాలు తరతరాలకు అందాలనే సత్సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మహిళలు తెలిపారు.భక్తి మార్గంలో మహిళల పాత్రను గుర్తించి, ఆధ్యాత్మిక చైతన్యానికి తోడ్పడే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పృథ్వీరాజ్ గారు అన్నారు.

## సంగారెడ్డి ఆర్ సెటిలో మిషన్ వన్ జీపీ వన్ బీసీ సఖి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేత..!

మేకార్తి దినపత్రిక జనవరి 9





సంగారెడ్డి జిల్లా లో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (=ాజుx), సంగారెడ్డి ఆధ్వర్యంలో మిషన్ వన్ జీపీ వన్ బీసీ సఖి కార్యక్రమంలో భాగంగా ఆరు రోజులపాటు నిర్వహించిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు ఎస్ బి ఐ ఆర్ సేటి డైరెక్టర్ రాజేష్ కుమార్ సమక్షంలో సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో బీసీ సఖి ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. బ్యాంకు ఖాతాల నిర్వహణ, నగదు లావాదేవీలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి సేవలను బీసీ సఖి ల ద్వారా గ్రామస్థాయిలోనే అందించవచ్చని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా వివిధ మిషన్లు, ప్రోత్సాహకాలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడంతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ సేటి సిబ్బంది నర్సిములు,శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూఅబశ్రీశ్రీ క్యాంపస్‌ను భవిష్యత్తులో యూనివర్సిటీగా మార్చే అంశాన్ని పరిశీలిస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

మేకార్తి దినపత్రిక జనవరి 9




యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన విశాలమైన ప్రాంగణం, అన్నిరకాల, వసతులు అఫ్లియేషన్‌కు సరిపడా కాలేజీలు సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.2012లో తాము అధికారంలో ఉన్నప్పుడు జేఎన్‌టీయూ క్యాంపస్‌ను సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేయించానని, ఆ కాలేజీని యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేయాలన్న ఆలోచన తనకు ఉందన్నారు.భవిష్యత్తులో ఆ దిశగా చర్యలు తీసుకుంటామని మంగళవారం శాసన మండలిలో యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. సంగారెడ్డి జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్నాయని, ఇక్కడి పరిశ్రమలకు అవసరమైన స్కిల్డ్ కోర్సెస్ అందించే అద్భుతమైన యూనివర్సిటీని భవిష్యత్తులో ఏర్పాటు చేసే ఆలోచన చేస్తామన్నారు.

## ఫిబ్రవరి 2 నుంచి ప్రాక్టికల్స్

మేకార్తి దినపత్రిక జనవరి 9



జిల్లాలో ఫిబ్రవరి 2 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి గోవింద్ రామ్ తెలిపారు. ఈ పరీక్షలు మూడు విడతల్లో జరగనున్నట్లు, ప్రతి బ్యాచ్ 25 మంది విద్యార్థుల చొప్పున ఐదు రోజుల పాటు నిర్వహిస్తారని అన్నారు. సీసీ కెమెరాలు ఉన్న కళాశాలలో మాత్రమే ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## సంగారెడ్డి జిల్లాను మర్చిపోలేను'

మేకార్తి దినపత్రిక జనవరి 9




సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్గా పనిచేసి, పదోన్నతిపై నల్గొండ కలెక్టర్గా బదిలీ అయిన చంద్రశేఖర్కు బుధవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ మాధురి ఆయనను ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లాలో పనిచేసిన అనుభవం మరువలేనిదని చంద్రశేఖర్ అన్నారు. విధి నిర్వహణలో సహకరించిన ప్రతి అధికారికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్ పైనుంచి పడి మహిళ దుర్మరణం

మేకార్తి దినపత్రిక జనవరి 9



ఆందోల్ మండలం సంగుపేట గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో మల్లమ్మ (40) అనే మహిళ మృతి చెందింది. పెద్దశంకరంపేట నుంచి గనేట్ రాళ్లతో సంగారెడ్డికి వెళ్తున్న ట్రాక్టర్పై కూర్చున్న ఆమె ప్రమాదవశాత్తు జారి కింద పడింది. దీంతో టైరు కింద పడి అక్కడికక్కడే మరణించింది. సమాచారం అందుకున్న జోగిపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతురాలు పెద్దశంకరంపేట నివాసిగా గుర్తించారు.

# సంక్రాంతి సందర్భంగా చైనా మాంజా పట్ల జాగ్రత్త

మేకార్తి దినపత్రిక జనవరి 9
ఝరాసంగం మండలంలోని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి పటేల్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగరవేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. పతంగులు ఎగరవేయడంలో పిల్లలు చైనా మాంజకు దూరంగా ఉండేటట్లుగా తీసుకోవాలని తెలియజేస్తూ మరియు పిల్లలు పైన కరెంటు స్తంభాలు చూసుకొని గాలిపటాలు ఎగురవేసినట్లు తల్లిదండ్రులు గమనించాలని తెలియజేయడం జరిగింది.గత కొన్ని రోజులుగా చైనా మంజా వినియోగం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ఫిర్యాదులు పెరగడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి ప్రత్యేక దృష్టి సారించి ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక విచారణలో ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి ఆర్డర్ ఆధారంగా కొంతమంది దుకాణదారులు చైనా మంజాను తెప్పిస్తున్నట్లు వెల్లడైంది. ఇండస్ట్రియల్ అవసరాల కోసం తయారు చేసే ప్రత్యేక దారాన్ని మాంజాగా ఉపయోగిస్తూ యువకులు గాలిపటాలు ఎగురవేస్తున్నారని పోలీసులు గుర్తించారు. సాధారణ మాంజాతో పోలిస్తే తక్కువ ధరకు లభిస్తుండటంతో చైనా మంజా వాడకం పెద్ద ఎత్తున పెరిగిందని అధికారులు తెలిపారు. చైనా మంజా వల్ల పక్షులు, జంతువులు మాత్రమే కాకుండా ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు కూడా



ప్రాణాపాయం పొంచి ఉందని పోలీసులు హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా చైనా మంజా నిల్వ చేయడం, విక్రయించడం, వినియోగించడం నేరమని స్పష్టం చేసిన అధికారులు, ఈ తరహా కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. కాబట్టి మండలంలో వివిధ గ్రామాల ప్రజలు సంక్రాంతి పండుగను కుటుంబంతో సంతోషంగా జరపాలని ఎస్సై క్రాంతి పటేల్ తెలియజేయడం జరిగింది.

# బీసీలకు అన్యాయం జరుగుతుందని. మునిపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం.

మేకార్తి దినపత్రిక జనవరి 9
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమం వివరాలు



ఇక్కడ ఉన్నాయి:

కార్యక్రమ వివరాలు:
- వేదిక: మునిపల్లి మండల కార్యాలయం.
- నిర్వహణ: తెలంగాణ రాజ్యాధికార పార్టీ.
- ముఖ్య ఉద్దేశ్యం: బీసీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై మరియు సంక్షమ పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యన్ని నిరసిస్తూ గారికి వినతి పత్రం అందజేయడం.

పాల్గొన్న ముఖ్య నాయకులు:
- రమేష్ యాదవ్: తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి.
- యూసుఫ్: మునిపల్లి మండల అధ్యక్షులు.
- శేఖర్: మండల కార్యదర్శి.
- ఇతర నాయకులు: మైబల్లి, నగేష్ మరియు బీసీ సంఘాల ప్రతినిధులు.
- బీసీల హక్కుల కోసం మరియు సంక్షమ పథకాల సరైన అమలు కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ చేస్తున్న ఈ ప్రయత్నం

# అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ..

## - విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి రామనాథం వెల్లడి



మేకార్తి దినపత్రిక జనవరి 9
అశ్వారావుపేట : తెలంగాణలో అధికారం దిశగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేస్తుందని దీనికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుగుదేశం ఖమ్మం పార్లమెంటరీ నేత వాసిరెడ్డి రామనాథం తెలిపారు. గురువారం అశ్వరావుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన కూటమి మాదిరిగానే తెలంగాణలో ఇకనుండి జరగబోయే ప్రతి ఎన్నికలలో కూడా కూటమి పోటీ చేస్తుందని, రాబోయే మున్సిపల్, మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలలో, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల ఐక్య కూటమి ఆధ్వర్యంలో అభ్యర్థులు బరిలో ఉంటారని వారు తెలిపారు.

గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ విద్యా వైద్యం మౌలిక సదుపాయాలతో పాటుగా తెలంగాణలో పటేల్ పట్వారి విధానాన్ని రద్దుచేసి పేదలకు భూమి హక్కులు ఇచ్చింది, రెండు రూపాయలకే కిలో బియ్యం పేదవాడి ఆకలి తీర్చిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీ దే.పక్క గృహాలకు శ్రీకారం చుట్టింది, పెన్షన్ విధానాన్ని కూడా అమలు వచ్చింది. నేడు ఈ ప్రభుత్వాలు కేవలం కమిషన్ల దందాగా ఏర్పాటు చేసి పాలన ఒక వ్యాపారంగా చేస్తూ ప్రజలను విస్మరిస్తుంది ఈ ప్రభుత్వము యొక్క విధానం ఏమిటి అంటే దాచుకో దోచుకో పేదవాడికి మాత్రం ఆకలిని తీర్చేటట్టుగా గత ప్రభుత్వం కానీ ఈ ప్రభుత్వం గానీ చేసిన దాఖలా లేదు. మరలా తెలంగాణలో పూర్వ వైభవం పార్టీని తెలుగుదేశం ముందుకు తీసుకురావాలని ఈ సమావేశంలో చర్చించడమైనది. మండలాలు ఏర్పాటు చేసి ఎమ్మార్వో ఎండిఓ గవర్నమెంట్ హాస్పటల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయనైనది.తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలో మరింత బలంతో పోటీలో దిగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్ అశ్వరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర మండల పార్టీ అధ్యక్షులు నార్లపాడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఉప్పల బ్రహ్మేంద్రరావు పట్టణ అధ్యక్షులు అంకుల్ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు నాని, మాజీ మండల అధ్యక్షులు కోరుకొండ మోహన్ రావు, ఉదయ్ కుమార్, మోసే వెంకటేశ్వరరావు, వలి

# పాఠశాలలకు అభ్యాస దీపికలు

మేకార్తి దినపత్రిక జనవరి 9



పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని పుల్కల్ ఎంఈఓ శంకర్ ఆకాంక్షంచారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా శాఖ రూపొందించిన 'అభ్యాస దీపిక'లను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి సబ్జెక్టులపై పట్టు సాధించాలని సూచించారు. అభ్యాస దీపికలను సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ గ్రేడ్లు సాధించడం సులభమవుతుందన్నారు. సమయాన్ని వృథ చేయకుండా లక్ష్యం వైపు సాగాలన్నారు

# ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్‌కు మేడారం జాతర ఆహ్వానం



మేకార్తి దినపత్రిక జనవరి 9
ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)ని మంత్రులు సీతక్క, కొండా సురేఖ కలిసి మేడారం సమ్మక్కఉసారలమ్మ జాతరకు అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందజేశారు. ప్రపంచ ప్రఖ్యాత గిరిజన జాతరగా నిలిచిన మేడారం జాతరలో పాల్గొనాలని మంత్రులు కేసీఆర్‌ను కోరారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మేడారం జాతరకు విశేష ప్రాధాన్యం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జిల్లాస్థాయి భగవద్గీత పోటీల్లో పాల్గొన్న శ్రీ భాషిత విద్యార్థులు


మేకార్తి దినపత్రిక జనవరి 9
జిల్లాస్థాయి లో భగవద్గీత పారాయణ/పఠన పోటీల్లో శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలు విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, నైతిక విలువలు, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడ్డాయి. శ్రీ బాలాజీ సత్సంగ్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో శ్రీ భాషిత పాఠశాల నుండి ఎస్. కౌశిక్ నాలుగవ తరగతి, విధున్ రాజ్ ఐదవ తరగతి, యక్షత్ నాయుడు నాలుగవ తరగతి, ఆద్య ఐదవ తరగతి, విజ్ఞాన్ యాదవ్ 4వ తరగతి వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను శుద్ధ ఉచ్చారణతో, భావవ్యక్తీకరణతో పఠించి ప్రేక్షకులూ, నిర్వాహకుల ప్రశంసలు పొందారు.విద్యార్థుల ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సంస్కృతి పట్ల అవగాహన ఈ కార్యక్రమంలో స్పష్టంగా



కనిపించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్, విద్యార్థులను అభినందిస్తూ, మాట్లాడుతూ భగవద్గీత వంటి మహత్తర గ్రంథం ద్వారా విద్యార్థులు జీవన విలువలను అలవర్చుకోవడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులను పాల్గొన్నారు.

# నాన్న ఛాతీనే పట్టు పాన్పు

మేకార్తి దినపత్రిక జనవరి 9



భక్తుల శరణుఘోషలు, విపరీతమైన చలి.. ఇవేమీ లెక్క చేయకుండా నాన్న ఛాతీపై హాయిగా నిద్రపోతున్న కన్నెస్వామి ఫొటో వైరలవుతోంది. తండ్రితో కలిసి ఆ మణికంఠుడిని దర్శించుకుని ఈ చిన్నారి అలసిపోయింది. నాన్న గుండెచప్పుడే గుడి గంటలుగా, ఆయన ఒడే పట్టుపాన్పుగా, ప్రపంచంలోనే సురక్షత ప్రదేశంగా భావించి నిద్రపోయింది. ఆ తండ్రి కూడా బిడ్డ నిద్రకు భంగం కలిగించకుండా కదలకుండా ఉండిపోయాడు. ఎంతైనా అమ్మాయికి తండ్రే కదా సూపర్ హీరో.

# సంక్రాంతి వేళ హరిదాసు కు చిరు సత్కారం

## ఆధ్యాత్మిక సామాజిక సేవకుడు పారేపల్లి సాయిబాబు

మేకార్తి దినపత్రిక జనవరి 9
హరిదాసు కు గౌరవం సంక్రాంతి పండుగ పర్వదినాన పల్లె పల్లెలు గ్రామ గ్రామాన వీధి వీధి నా పట్టణాల్లో సైతం హరిదాసుల వారు గంగిరెద్దుల వాళ్ళు సందడి చేస్తూ హరినామ సంకీర్తనలు త్యాగరాజు అన్నమాచార్య కృతులు పాడుతూ మనందరినీ భక్తి పారవశ్యంతో కనువిందులను గావిస్తారు దశాబ్దాలుగా పురాతన కాలం నుండి



సంప్రదాయబద్ధంగా వచ్చే ఈ హరిదాసులు రాను రాను కనుమరుగవుతున్నారు కానీ అక్కడక్కడ ఒకళ్ళిద్దరు మాత్రమే మన వీధులలో కనబడుతున్నారు హరిదాసులు పాడే సంకీర్తనలు మన భావితరాల వారికి మన పిల్లలకు చూపించాల్సిన అవసరం ఉంది ఆ కోవలోనే రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తన గానంతో హరిదాసు సంకీర్తనల ద్వారా ఇంటింటికీ వెళ్తున్న తుర్లపాడు కు చెందిన చప్పిడి వెంకట నారాయణ హరిదాసు స్థానిక ఆధ్యాత్మిక సామాజిక సేవకుడు పారేపల్లి సాయిబాబు నివాసానికి వచ్చి సంకీర్తనలు పాడి ఆనందపజేశాడు ఈ సందర్భంగా ఆయనకు 5 కేజీలు బియ్యం మరియు శాలువాతో చిరు సత్కారం చేసి గౌరవించారు

# 10ఏళ్లుగా ఎమ్మెల్యేలుగా చేసిన అభివృద్ధి ఏది: ఎంపీ రఘునందన్

మేకార్తి దినపత్రిక జనవరి 9
నర్సాపూర్ నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా పేదలకు జరిగిన మేలేమీ లేదని ఎంపీ రఘునందన్రావు విమర్శించారు. మంత్రిగా సునీతా లక్ష్మరెడ్డి హయాంలో కానీ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కానీ



పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని మండిపడ్డారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు ఇచ్చిన పట్టాలే తప్ప, నేటికీ కొత్త ఇళ్లు నిర్మించలేదన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోందని

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..!

## - కోహిర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్.





మేకార్తి దినపత్రిక జనవరి 9
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షమ రెసిడెన్షియల్ పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోహ్లీ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు, నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక వేగంతో నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకపోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని సూచించారు.డెక్కన్ టోల్ ప్లాజా సేఫ్టీ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ, రోడ్డు మీద నడిచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారులు పాటించాల్సిన నియమాలు, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రాత్రివేళల్లో రిఫ్లెక్టర్ల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు తెలియజేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో రక్తదానం

- ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం
- ఘనంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జన్మదిన వేడుకలు

మేకార్తి దినపత్రిక జనవరి 9

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జన్మదినం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో రికార్డ్ స్థాయిలో రక్త సేకరణ జరిగింది.రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం యువశక్తి ఫౌండేషన్ సమన్వయం ద్వారా 482 యూనిట్ల రక్తాన్ని స్వీకరించినట్టు అధికారులు పేర్కొన్నారు.గతంలోనూ ఎమ్మెల్యే మేఘా రెడ్డి పుట్టినరోజు సందర్భంగానే రికార్డ్ స్టైల్ రక్త చేతన జరిగిందని మళ్లీ నేడు వనపర్తి నియోజకవర్గంలో అదే రికార్డు స్థాయిలో 482 జరగడం హర్షించదగ్గ విషయమని వారన్నారు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పుట్టినరోజు వేడుకలను వనపర్తి నియోజకవర్గం మొత్తంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే మొదటగా ఖిల్లా ఘణపురం మండలం గట్టు కాడిపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో మండల నాయకులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆయన కుటుంబ సమేతంగా కేకునుకోసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు.వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమం వారు వృద్ధులకు భోజన పంపి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే గారి జన్మదిన సందర్భంగా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం అనాధ వృద్ధులకు భోజనం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.వనపర్తి పట్టణంలోని మరికుంట లో గల బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే గారు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ



సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కేకునుకోసి శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులకు తక్షణ అవసరార్థం రెండు లక్షల రూపాయల విలువగల డిజిటల్ బోర్డును తన సొంత నిధులతో ఏర్పాటు చేయిస్తానని చెప్పారు.గిరిజన గురుకుల పాఠశాల అభివృద్ధి అభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయలను మంజూరు చేయించామని చెప్పారు.పాఠశాల అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో దృశ్య సారిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ప్రముఖులు అధికారులు యువకులు, మహిళలు ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు పట్టణ నాయకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారూ.

## మేడారం జాతరకి అశ్వరావుపేట నియోజకవర్గం నుంచి భక్తుల సౌకార్యార్థం ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలి...బీజేపీ పార్టీ

మేకార్తి దినపత్రిక జనవరి 9



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో బీజేపీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు,నియోజకవర్గ బీజేపీ నాయకులు తంబల్ల రవి మాట్లాడుతూ ఆదివాసీలు ఆరాధ్య దైవాలుగా భావించే మహా కుంభమేళా అయినటువంటి మేడారం శ్రీ సమ్మక్క శ్రీసారమ్మ తల్లుల జాతరకు మా ప్రాంతం అయినటువంటి అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి మా ఆదివాసి బిడ్డలు దేవుళ్ళను దర్శించుకోవడానికి అధిక సంఖ్య లో జాతరకు వెలతారు అని,భక్తులు సౌకర్యర్థాశీ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ వారు అశ్వరావుపేట నియోజకవర్గం నుండి మేడారం జాతరకి ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం అని తెలిపారు,ఇ కార్యక్రమంలో తంబళ్ల రవి, మహిళ నాయకులు కారం రత్నకుమారి,ఆళ్ల సుజాత పాల్గొన్నారు.

## పోలీసులు సమాచారం ఇవ్వాలి వాంకిడి ఎస్ఐ మహేందర్

మేకార్తి దినపత్రిక జనవరి 9



వాంకిడి మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లోకి వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి . ఎస్సై మహేందర్ పేర్కొన్నారు. ఊరికి వెళ్లేవారు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టకూడదని డోర్లకు సెంటర్లు లాక్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు పరివేక్షంచిన చేయాలని సూచించారు అపరిచితు వ్యక్తులపై పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఊరికి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు

## బాపునగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా

మేకార్తి దినపత్రిక జనవరి 9



చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి, బాధావతు రాజేందర్ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కష్టకాలంలో ప్రతిపక్షంలో ఉండి పదేళ్లపాటు కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేసి శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం పనిచేశామన్నారు.మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండల నాయకులు గ్రామ అధ్యక్షునికి సపోర్టు ఇవ్వకుండా విషయం తెలియనియకుండా వేరే వారికి సర్పంచ్ గా మద్దతు ఇచ్చి వెన్నుపోటు రాజకీయాలతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరించకపోవడం వల్ల వారి స్వార్థబుద్ధితో సర్పంచ్ పదవి కోల్పోవాల్సి వచ్చిందని,తాను మనస్థాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టులకు, న్యాయవాదులకు రక్షణ కరువు

- హై కోర్ట్ న్యాయవాది వి.రఘునాథ్

మేకార్తి దినపత్రిక జనవరి 9



నేడు మన దేశంలో న్యాయం కోసం ఆరాటపడే జర్నలిస్టులకు, న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని సీనియర్ హై కోర్టు న్యాయవాది వి.రఘునాథ్ అన్నారు. గురువారం జగిత్యాలలో హైకోర్టు న్యాయవాది వి. రఘునాథ్ విలేఖరులతో మాట్లాడుతూ . దేశంలో నాలుగవ స్తంభం జర్నలిస్ట్ లని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా న్యాయవాదులను, జర్నలిస్టులను చిన్న చూపు చూస్తూ ఎలాంటి హక్కులు కల్పించడం లేదన్నారు. హక్కుల సాధన కోసం ఇంకా కూడా పోరాటాలు చేసినా ఫలితాలు శూన్యం అవుతున్నాయని తెలిపారు. కలిసి కట్టుగా ఒక ప్రణాళిక బద్ధంగా జర్నలిస్టులు, న్యాయవాదులు మన హక్కుల కోసం, ప్రజల హక్కుల కోసం తెగించి కోట్లాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆయన సూచించారు. కనీసం అధికారికంగా జర్నలిస్టులకు, న్యాయవాదులకు ఒక గుర్తింపు, ఒక గౌరవం కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్.. నిధులు విడుదల

మేకార్తి దినపత్రిక జనవరి 9



పదో తరగతి విద్యార్థులకు ఈవెనింగ్ స్నాక్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 4.23కోట్ల నిధులను విడుదల చేసింది. వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ ఈవెనింగ్ స్నాక్స్ అందించాలని డీఈవోలను ఆదేశించింది. ఫిబ్రవరి 16 నుంచి మార్చి 10వ తేదీ వరకు వీటిని అందించాలని ఆదేశాల్లో పేర్కొంది. కాగా రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరగనున్నాయి.

## చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మ కాంతారావు..

మేకార్తి దినపత్రిక జనవరి 9



నిజాంసాగర్ మండలం పెద్ద ఆరేపల్లి గ్రామంలోని రిజర్వాయర్ వద్ద 100 % సబ్సిడీపై ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మ కాంతారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చేపల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు మత్స్యకారుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.మత్స్యకారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫిషరీస్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.చేపల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేసి, నియంత్రిత వాతావరణంలో చేపలను పెంచి వాణిజ్య అవసరాల కోసం ఉత్పత్తి చేసే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.నిజాంసాగర్ రిజర్వాయర్లో మొత్తం 48.18 లక్షల చేప పిల్లలను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, స్థానిక మండల నాయకులు, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం చేసిన. జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ మహిళ.

అధ్యక్షరాలు శ్రీమతి అస్మ

మేకార్తి దినపత్రిక జనవరి 9



జహీరాబాద్ లోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో నిరుపేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం చేసి ధాతృత్వం చాటుకున్న జహీరాబాద్ నియోజకవర్గ లిమహిళా కాంగ్రెస్ అధ్యక్షరాలు శ్రీమతి అస్మా .అస్మా గారు మాట్లాడుతూ, మహిళలను సాధికారపరచడం మా ప్రాధాన్యత, వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించడం మరియు అమ్మాయిల సంక్షమాన్ని ప్రోత్సహించడం ఈ ఆర్థిక సహాయం లక్ష్యం అని కుటుంబీకులు యువతి తల్లి నూర్జహాన్ బేగం, సోదరుడు మరియు గ్రామస్థులకు అందచేయడం జరిగింది.

## నిరుపేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం

మేకార్తి దినపత్రిక జనవరి 9



జహీరాబాద్ లోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో నిరుపేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం చేసి ధాతృత్వం చాటుకున్న జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షరాలు శ్రీమతి అస్మా .అస్మా గారు మాట్లాడుతూ, మహిళలను సాధికారపరచడం మా ప్రాధాన్యత, వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించడం మరియు అమ్మాయిల సంక్షమాన్ని ప్రోత్సహించడం ఈ ఆర్థిక సహాయం లక్ష్యం అని కుటుంబీకులు యువతి తల్లి నూర్జహాన్ బేగం, సోదరుడు మరియు గ్రామస్థులకు అందచేయడం జరిగింది.

## నూతన సర్పంచ్ గారికి అభినందనలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 9



నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం ఎర్ర బొగూడ గ్రామం చెందిన నూతన సర్పంచ్ మనోహర్ పాటిల్ గారికి గ్రామస్తులకు అభినందనలు తెలిపి శాలువా పత్తి శు భాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు అలాగే సిర్గపూర్ మండలం సంగం గ్రామస్తులు కూడా వారికీ కలిసినరు గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తానని వారు తెలియజేశారు.వారితోపాటు జ్ఞానోబా పాటిల్ . స్వామిదాస్ ఎస్సీ సెల్ అధ్యక్షలు.గణపతి .తుకారాం. జ్ఞానేశ్వర్ ముదిరాజ్.మధు.. సర్దార్ తదితరులు పాల్గొన్నారు .

## వివాహ వేడుకలో పాల్గొన్న TGIDC మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

మేకార్తి దినపత్రిక జనవరి 9

జహీరాబాద్ పట్టణంలోని గౌరీ ప్యాలెస్ లో నయీమ్ గారి కుమారుని వివాహ వేడుకలు పాల్గొని నూతన వరుణ్ కి వివాహ శు భాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ గారు వారితో పాటు కాంగ్రెస్ నాయకులు అక్బర్ సంగారెడ్డి జిల్లా యువర్ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి నవీద్ అయూబ్ పరాన్ ఖాదిరి యూసుఫ్ ఖదీర్ తదితరులు ఉన్నారు.



## సర్పంచులతో మల్యాల సీఐ రవి ముఖాముఖి

మేకార్తి దినపత్రిక జనవరి 9

మల్యాల మండలంలోని గ్రామాలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులతో మల్యాల



సీఐ నీలం రవి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ముఖ్యంగా నూతన సర్పంచులతో గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణ, కమ్యూనిటీ పోలీసింగ్ గురించి వివరించడం జరిగింది. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పోలీస్ వారికి తెలియజేయాలని, యువత ముఖ్యంగా చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని అన్నారు. ఎంఎంపిఎల్ సీజన్ 5 స్పాన్సర్ ఖండారి ముత్యంరెడ్డి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను సర్పంచులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com